నవతెలంగాణ
మహబూబ్‌నగర్
సోమవారం 28 ఆగస్టు 2023




## సీఐటీయూలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బ్యాగరీ కృష్ణ చేరిక

జడ్చర్ల : సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ సమక్షంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బ్యాగరీ కృష్ణ సీఐటీయూలో చేరారు. అదేవిధంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దీప్లానాయక్ ,నల్లవెల్లి కురుమూర్తి, జిల్లాసహాయకార్యదర్శి తెలుగు సత్తయ్య, ఆధ్వర్యంలో బ్యాగరి కృష్ణ, బాబు, నాగరాజు, హరీష్, మల్లేష్ ,మహేష్, మురళి, తదితరులు సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఐటీయూ దేశవ్యాప్తంగా బలోపేతమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మిస్తుందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధాలపై రాజి లేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. భారతదేశంలో ప్రభుత్వ రంగం రక్షణ కోసం, ప్రైవేటీకరణ విధానాలకు ,సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా మోడీ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా జిల్లాలో బలమైన పోరాటాలు నిర్వహించాలని వారు ఆకాంక్షించారు .

## ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్ మండల టిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం మండల అధ్యక్షుడు గుడిసెల యాదయ్య ఆదివారం బాలానగర్ గ్రామంలోని దాసరి ఎల్లమ్మ యాదయ్య కుమార్తె వివాహనికి ఆర్థిక సహాయం రూ. 5016 సహాయం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రవికుమార్ , వార్డు సభ్యులు దాసరి చిన్న, మంగలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఎండుతున్న పంటలు

- మేఘం ముఖం చాటు
- పత్తి పంటకు పదును ఆరిపోతున్న వైనం
- వాడి పోతున్న కంది మిర్చి పంట
- మరో రెండు రోజులు వర్షం రాకుంటే పంటలకు గడ్డుకాలం
- స్ప్రిన్లర్ డ్రిప్ వైపు రైతుల పరుగు
- వర్షాలు రాకుంటే ఖరీఫ్ కు కష్టమే

**ఖరీఫ్ సాగుకు కష్టాలు చుట్టుముడుతున్నాయి. వర్షాధారం మీద సాగయ్యే పత్తి మిర్చి కంది పంటల పరిస్థితి దయనీయంగా మారింది. వర్షాలు లేక పంటలు ఎండు ముఖం పడుతున్నాయి. ముఖ్యంగా పత్తి మిర్చి సాగు చేసిన తర్వాత ఒక వర్షం అయిన రాలేదు. ఖరీఫ్‌లో సాగయ్యే వరి పంటపై తీవ్ర ప్రభావం పడింది. ఈ ఖరీఫ్ లో వర్షాలు బాగా కురిస్తే అప్పుల నుంచి బయట పడతామనుకున్న రైతులకు నిరాశ మిగిలింది. పత్తి మొలకలు బాగా పెరగాల్సిన దశలో వర్షాలు లేక మొలకలు ఎండిపోతున్నాయి.**



నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి వారం రోజులు ముసురు తరువాత మేఘాలు మొహం చాటేసాయి. వర్షాలు లేక సాగు భూములు తడారి పోతున్నాయి. విలువైన విత్తనాలు భూమిలో పోసి ఆకాశం వైపు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఖరీఫ్ లో వర్షాలు బాగా కురిస్తే అప్పుల నుంచి బయట పడతామనుకున్న రైతులకు నిరాశ మిగిలింది. పత్తి మొలకలు బాగా పెరగాల్సిన దశలో వర్షాలు లేక మొలకలు ఎండిపోతున్నాయి. విత్తన దశలో వర్షాలు లేక పత్తి పంట ఆలస్యమైంది. దీంతో రైతులు పూర్తిస్థాయిలో పత్తి వరి పంటలు సాగు చేయలేదు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాధారణంగా 8 లక్షల ఎకరాలు పత్తి పంట సాగు కావాలి. ఈ ఏడాది కేవలం 6 లక్షల ఎకరాల పత్తి పంట మాత్రమే సాగైంది.మిగతా రెండు లక్షల ఎకరాలు భూమి బీడుగానే మిగిలింది. సాగైనా పత్తి పంట సైతం వర్షాలు లేక పెరగడం నిలిచిపోయింది. లక్ష 75 వేల ఎకరాల్లో మిర్చి సాగు కావాల్సింది. నారు మల్లు వేసిన రైతులు దుక్కులు తడిపి మిర్చి నారు నాటారు. 20 రోజులుగా వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. కొందరు రైతులు ఊరు బావులు కాల్వల ద్వారా నీటిని అంది స్తున్నారు. కాల్వలు అందుబాటులో లేక వేలాది ఎకరాల పంట ఎండు దశకు చేరుకున్నది.



**పోద్దొస్తమానం ఎండలు... రాత్రిపూట ఉక్కపోత**

పగలు వేసవిని తలపిస్తున్న ఎండలు ఖరీఫ్ సాగును మాడ్చేస్తున్నాయి. రాత్రిపూట ఒక్కపూటతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మరో వారం రోజుల్లో వర్షాలు రాకుంటే వరి పంటపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి.ఖరీఫ్ మొదలై రెండు నెలలు దాటిన ఇప్పటివరకు భారీ వర్షాలు రాలేదు. వరదలు వచ్చి చెరువులు నిండలేదు. రాష్ట్ర ప్రభుత్వం సాగు విషయంలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.

**పంటలను కాపాడుకోవాలి రైతుల ప్రయత్నం..**

సాగు పంటలను కాపాడుకోవాలని రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. బోరు బావుల ద్వారా నీరు అందిస్తున్నారు. బోరు బావుల్లో ఆశించిన స్థాయిలో నీళ్లు లేకపోవడంతో డ్రిప్ స్పింక్లర్ ద్వారా సాగునీరు అందించాలని రైతులు పరికరాలను కొనుగోలు చేస్తున్నారు. చెరువులు కుంటల్లో ఉన్న నీటిని తోడి పంటలకు మళ్లీస్తున్నారు. అయినా పూర్తిస్థాయిలో నీళ్ల ఇచ్చే పరిస్థితులు లేవు. డ్రిప్పు సింక్లోర్ పరికరాలను అందజేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు కోరారు.



**డ్రిప్ స్పింక్కర్ పరికరాలను ఉచితంగా అందజేయాలి**

నాగర్ కర్నూల్ జిల్లాలో పత్తి మిర్చి పంటలను అధికంగా సాగు చేస్తారు. ఆలస్యంగా వర్షాలు రావడమే కాక పంటలు సాగు చేసిన తర్వాత ఇప్పుడు వర్షం కనుమరగెయింది. దీంతో వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయే అవకాశాలు ఉన్నాయి. పంటలను కాపాడుకోవడానికి ప్రభుత్వం స్పింక్లర్ డ్రిప్పు పరికరాలను వెంటనే ఉచితంగా అందజేయాలి. వర్షాలు ఆలస్యమైతే ప్రత్యామ్నాయ సాగుపై దృష్టి పెట్టేలా రైతులకు అవగాహన కల్పించడమే గాక నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి.

బాల్ రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగర్‌కర్నూల్

## వన్ టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ

- జిల్లా ఎస్పీ శ్రీ కె.నరసింహా



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

వార్షిక తనిఖీలలో భాగంగా ఆదివారం జిల్లా ఎస్పీ కె నరసింహ మహబూబ్ నగర్ 1 టౌన్ పోలీస్ స్టేషన్ రికార్డ్స్ లను , సిబ్బంది విధులను, తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని ఫిర్యాదుదారులందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి న్యాయం చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు మరింత పెంపొందించుకుని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. రోజు వారి ఈ పెట్టీ కేసుల నమోదు శాతాన్ని పెంచాలని అన్నారు. ప్రాపర్టీ, మానవ సంబంధ నేరాలకు తరచూ పాల్పడే వారి పై సస్పెక్ట్, రౌడీ షీట్స్ ఓపెన్ చేయాలని, స్టేషన్ రికార్డ్స్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, విజిబుల్ పోలీసింగ్ ను పెంచాలని సూచించారు. ప్రతిరోజు పోలీసు అధికారులు సిబ్బంది సమయం దొరికినప్పుడు వ్యాయామం, యోగ, ధ్యానం, వాకింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలి వృత్తిపరంగా వినయ విధేయత కలిగి ఉండాలన్నారు. మంచి క్రమశిక్షణ సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో 5శాతం ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని ఎస్సై గారికి సూచించారు. విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ మరియు పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు. ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్, రమణ రెడ్డి, సైదులు, .రామ్ రెడ్డి సి సీ, రాజేశ్వర్ రెడ్డి, సెల్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరందిస్తాం: ఎంపీపీ



నవతెలంగాణ- మిడ్జిల్

త్వరలో పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కృష్ణా జలాలను రైతులకు సాగునీరు అందిస్తామని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. ఆదివారం ఉదండపూర్ లో నిర్వహిస్తున్న టన్నెల్ ప్రాజెక్టును మిడ్జిల్ సర్పంచులు ఎంపీటీసీ కుటుంబ సభ్యులతో కలిసి ప్రాజెక్టును సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరు రైతుల కోసం నిర్మిస్తున్న భారీ ప్రాజెక్టు టన్నెల్ చూడడం అదృష్టంగా భావిస్తున్నాం అని అన్నారు. కృష్ణా జలాలతో నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించే లక్ష్యంతో కేసిఆర్ స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నిరంతరం పనులను పర్యవేక్షిస్తున్నారు ఎలాగైనా సాగు నీరు అందించి రైతుల కళ్ళల్లో ఆనందం కోసం పోరాడుతున్నామని తెలిపారు. కానీ ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రాజెక్టుపైన విమర్శలు చేయడం కంటే స్వయంగా ఇక్కడికి వచ్చి చూస్తే పనులు ఏ విధంగా జరుగుతున్నాయో తెలుసుకోవచ్చని ప్రతిపక్ష నాయకులకు సూచించారు. ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చుతో రైతన్నల కోసం సాగునీరు ఇవ్వాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దగ్గర ఉండి పనులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఏడాదిన్నరలో ని యోజకవర్గంలో అన్ని మండలాలకు సాగు నీరు అందజేస్తామని ధీమా వ్యక్తంచేశారు . త్వరలోనే మండలం లోని అన్ని గ్రామాల రైతులతో కలిసి మరోసారి టన్నెల్‌ను సందర్శిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు జంగారెడ్డి, సర్పంచ్ లు రాధిక వెంకట్ రెడ్డి,సునీత నర్సింహ రెడ్డి,మంగమ్మ శ్రీనివాసులు,రాధిక ప్రతాప్ రెడ్డి,మేఘన కృష్ణా నాయక్, మంజుల భాస్కర్ నాయక్, నిరంజన్,మాజీ సర్పంచ్ రఫీ,మాజి ఎంపీటీసీ రాములు నాయక్,నాయకులు చెన్న రవి, కుమార్,గంజి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నిరాహార దీక్ష

నవతెలంగాణ - మదనాపురం



కొత్తకోట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం నేడు యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో నిరాహార దీక్ష చేపడుతున్నట్లు కొత్తకోట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని ప్రవీణ్ తెలిపారు. ఆదివారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడారు.దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి అనేక సార్లు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయమని కోరినా కూడా అలసత్వం కారణంగా నేటికి మంజూరుకు నోచుకోలేదని వాపోయారు. అందుకు మండల యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో నేడు నిరాహార దీక్ష చేపడుతున్నట్లు వెల్లడించారు. నాయకులు, యూత్, విద్యార్థి విభాగం నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ -రేవల్లి

గోపాల్ పేట్ మండల కేంద్రంలో ఆదివారం వనపర్తి జిల్లా సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంగా ఏర్పాటు కావడం, అలాగే వనపర్తి విద్యా కేంద్రంగా ఏర్పాటు కావడం, రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, సాగునీరు, తాగునీరు, ఉచిత కరెంటు, రుణమాఫీ, బీసీ బంధు, గ్రామాల అభివృద్ధి, అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వచ్చె ఎన్నికల్లో మంత్రి నిరంజన్ రెడ్డి గెలుపుకు గోపాల్ పేట్ మండలం నుంచి మెజారిటీ దిశగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సంధ్య తిరుపతి యాదవ్, జడ్పీటీసీ మంద భార్గవి కోటేశ్వర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు గాజుల కోదండడం, మండల సీనియర్ నాయకులు కొత్త రామారావు,అన్ని గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- సీపీఐ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు కోటకదిరి నరసింహులు
- విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సిపిఐ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు కోట కదిర నరసింహులు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీ హనుమాన్ కరాటే అసోసియేషన్ ఫౌండర్, సీనియర్ మాస్టర్ కె. వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ క్రీడల్లో రాణించేవారు చదువులో కూడా ముందుంటారని తెలిపారు. ప్రస్తుతం కరాటే మార్షల్ ఆర్ట్స్ కు ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. చిన్నారులు కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. కరాటే మాస్టర్ వెంకటేష్ మాట్లాడుతూ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో విద్యార్థులు ప్రతిభ చాటినట్లు తెలిపారు. రూప, హారిక, సుజన, మనస్విని , రామ్ చరణ్ బ్రౌన్ బెల్ట్, సాయి చరణ్ , చరణ్ రాజ్ బ్లూ బెల్ట్, యశ్వంత్, బావేష్, సంతోష్ ,వరుణ్ తేజ ఆరంజ్ బెల్ట్, ఎం.డి హబీబుద్దిన్, గణేష్ , సిద్ధార్థ యువరాజ్ సింగ్ ,వజ్రంగ్ తేజ, ప్రవశ్రీ చౌహాన్ , శౌర్య , వరంజలి సాక్షరిత ,క్రాంతి ఎల్లో బెల్ట్ లు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ సురేష్ కుమార్, శివకుమార్, గోపాల్ చౌహన్ ,మహేష్, వెంకటేష్, బుచ్చన్న, హరి, రమణ పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌తో ఆగిన వాహనాలు

- ప్రయాణికులకు అంతరాయం
- జాతీయ రహదారి రోడ్డు మరమ్మతులు
- నువ్వా నేనా అంటూ ఒకరికొకరు వెళ్లున్న వైనం
- గంటల తరబడి ట్రాఫిక్..



నవ తెలంగాణ- బాలానగర్

హైదరాబాద్. మహబూబ్‌నగర్‌లోని జాతీయ రహదారి రోడ్డు గుంతల మయం మారింది. కొత్తగా ఒక సైడు రోడ్డు వేయడంతో యూటర్న్ వరకు సింగిల్ రోడ్డుపై వాహనాలు వెళ్లడంతో కాస్త ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని జీఎంఆర్ సంస్థ మేనేజర్ యోగేందర్ సింగ్ తెలిపారు.జడ్చర్ల ఫ్లైఓవర్ నుంచి టోల్గేట్ వరకు ఒక సైడ్ వేసిన తర్వాత మరొక సైడు తర్వాత వేస్తామని తెలిపారుప్రయాణికులు వాహనదారులు తమతో సహకరించాలని ఆయన కోరారు. నెమ్మదిగా వెళ్ళండి గమ్యాన్ని చేరుకోండి అని అన్నారు. బాలానగర్ చౌరస్తా వద్ద రోడ్డు అటు ఇటు దాటడానికి పోలీసులు జాతీయ రహదారి సిబ్బంది అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తమతో అందరూ సహకరించాలని ఆయన కోరారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుకు నమోదు చేసుకోవాలి

- అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు
- జాబితాలో మార్పులు చేర్పులకు అవకాశం

నవతెలంగాణ- మిడ్జిల్

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని రాణి పేట గ్రామంలో పోలింగ్ బూతులు తహసీల్దార్‌తో కలిసి పరిశీలించారు. ఓటర్ నమోదులో తప్పులు లేకుండా చూడాలని బీఎల్ఓలకు సూచించారు. పోలింగ్ బూత్‌స్థాయి అధికారులు అందించే సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గిర్థవరి రామాంజనేయులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు





**మహమ్మదాబాద్:** కొత్తగా ఓటరు నమోదు జాబితాలో మార్పులు, చేర్పులు ఓటరు జాబితాను సరి చేసుకోవడం సెప్టెంబర్ 2,3తేదీ లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఏసయ్య తెలిపారు. ఆదివారం మండల పరిధిలో మహమ్మదాబాద్, నంచర్ల,గాదిర్యాల్ ,చౌదర్పల్లి,మంగంపేట్, మొకార్ల బాద్, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 2 3 తేదీల్లో చేపట్టే ప్రత్యేక ఓటర్ నమోదు సవరణ ఉంటుందని తెలిపారు. ఓటరు జాబితాలో ఎవరైనా చనిపోతే వారికి సంబంధించిన పూర్తి వివరాలు సేకరించి తొలగించాలని,ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు సెప్టెంబర్ చేసుకోవాలని తెలిపారు.ఆయన వెంట డిప్యూటి తహసీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ యాదయ్య, గ్రామపంచాయతీ సెక్రటరీలు హాజీ, వెంకట్ రాములు,మంజుల, అలవేలు, తదితరులు పాల్గొన్నారు.

## స్ప్రింకర్ నీళ్లే రైతన్నకు దిక్కా?

- సాగు చేసిన పైర్లు ఎండిపోతున్నా వైనం
- ఇబ్బందులు పడుతున్న రైతన్నలు.
- స్ప్రింకర్ నీళ్లతో పంటలను తడుపుతున్న రైతు.
- మెట్ట పంట లను పశువుల మేపుతున్న రైతులు



నవతెలంగాణ- బాలానగర్

వర్షాధారానికి ఆధారపడి మక్కలు జొన్నలు. కందులు. పత్తి వేరుశనగలాంటి పంటలను రైతులు ఈ సంవత్సరం అధికంగా సాగు చేశారు. వర్షాలు రాకపోవటంతో ఖరీఫ్ లో సాగుచేసిన పంటలు పూర్తిగా ఎండిపోవడంతో కొంతమంది రైతులు ఇక లాభం లేదని పశువులను. గొర్రెలను మేతగా వాడుకుంటున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలో చెన్నయ్య అనే రైతు 25 ఎకరాల పొలాన్ని లీజుకు తీసుకొని వర్షాధారానికి ఆధారపడిఐదు లక్షలు ఖర్చుపెట్టి మక్కజొన్నలు సాగు చేశాడు. ఈరోజు రేపు వర్షం పడుతుందని వేచి చూచి తాను సాగు చేసిన ఫైర్ ఎండిపోతాయి పక్కనే ఉన్న ద్వారా మొక్కజొన్న పైర్లను తడుపుతున్నాడు పెట్టిన పెట్టుబడి అన్న వెళ్లదా అని స్పీకర్ల ద్వారా పైర్లను తడుపుతున్నట్లు తెలిపారు

## ఐటీడీఏ మూసివేత ?

- అడవి సంపదపై మాటేసి ఐటీడీఏను మూతేసి...!?
- చెంచుల ఉనికిని కాలరాసే యత్నం
- అడవి ఉత్పత్తుల సేకరణకు అడ్డుకట్ట
- జీసీసీ కొనుగోలు కేంద్రాలు మూసివేత

నవతెలంగాణ -బల్మూరు

' నల్లమల అభయారణ్య అటవీ ప్రాంతంలో కొండలు గుట్టల్లో కోకొల్లలుగా ఖనిజ సంపద నిక్షిప్తమై ఉన్నదని అచ్చంపేట నియోజకవర్గ ప్రాంతంలో గత దశాబ్ది కాలంగా పరిశోధనలు పర్యవేక్షణలు హెలికాప్టర్ ద్వారా చక్కెరలు కొట్టడం కొనసాగుతున్నాయి. నియోజకవర్గంలో బల్మూరు మండలం, మద్దిమడుగు, పదర, అమ్రాబాద్, మననూర్, లింగాల, మండలాల పరిధిలో దట్టమైన అడవి సమీప మండలాలుగా ఉన్నాయి. అప్పాపూర్ మొదలు కొని ఎర్ర పెంట అడవుల వరకు చెంచులు విస్తరించి ఉన్నారు. యూరేనియం పేరుతో డిబీర్ సంస్థ పేరుతో తవ్వకాలకు వచ్చిన సంగతి తెలిసిందే. అడవి నుంచి చెంచులను తరలిం చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నట్లు ఈ ప్రాంత ప్రజల ఆరోపణ. ఇందులో భాగంగానే ఎంతో కాలంగా చెంచుల అభివద్ధికి పాటుపడుతున్న



ఐటీడీఏ సంస్థలు మూసేసి అడవి సంపదపై మాటేశారని చెంచులపై' నవతెలంగాణ కథనం..

చెంచులు ఎంతో కాలంగా తమ పూర్వీకుల నుంచి అడవిలోనే బతుకుతున్నామని అడవికి నష్టం జరగకుండా కాపాడుతున్నామని అయినా చెంచు లను తమ ఉనికిని గత కొంతకాలంగా అలచి వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని మండలం లోని తాయా గ్రామాల చెంచులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని చెంచుగూడెం గ్రామం గతంలో చెంచుగూడెంకు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న రామగిరి అనే ప్రాంతంలో నివసించే వారిని వారిని గత 20 సంవత్సరాల క్రితం అక్కడినుండి అడవిని ఖాళీ చేయించి చెంచు గూడెంలో చెంచులను నివాసముండేలా చేశారని ఆ గ్రామస్తులు తెలిపారు. రామగిరి గ్రామంలో ఉన్న తమ వ్యవసాయ భూములను ఇళ్లను వదులుకొని రావాల్సి వచ్చిందని తెలిపారు. చెంచులు చేసేది లేక చెంచుగూడెంలోనే ప్రస్తుతం ఉంటున్నామని తెలిపారు. ప్రత్యేకంగా మండలం లోని కొండనాగుల గ్రామంలో జీసిసి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా అవి గత పది సంవత్సరాలుగా మూతపడి ఉన్నాయని చెంచులు తెలిపారు. చెంచులను అడవిలోకి వెళ్లక పోవడంతో జీసిసి కొనుగోలు కేంద్రానికి అడవి ఉత్పత్తులు రాకపోవడంతో కొనుగోలు కేంద్రం మూతపడిందని తెలిపారు. అడవిలో దొరికే తవిసి గొందు, ఇప్ప పలుకు ,కానుగ గింజలు ,సీల్ల గింజలు, కుంకుడు కాయలు, చెంచు గడ్డ, భూచక్ర గడ్డ, పెద్ద ముష్టి ,చింతపండు కాయలు ఎలక్కా యలు, మారేడు కాయలు, నేరేడు పళ్ళు వంటి అనేక రకాల అటవీ ఉత్పత్తులు తమకు ఆకలిని తీర్చేవని కొనుగోలు కేంద్రంలో అమ్మితే ఆర్థిక అవసరాలు తీరేవని చెంచులు తెలుపుతున్నారు.

**ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదు.**



గత పది ఎండ్ల నుండి చెంచులకు ఐటీడీఏ ద్వారా ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదు. గతంలో ఐటీడీఏ ద్వారా చెంచుల అభివృద్ధి కొరకు చెంచు సంఘం ద్వారా మరియు ఐటీడీఏ ద్వారా పాటుపడేవారం. ఐటీడీఏ ద్వారా ఇప్పుడు ఏ పనులు కావడం లేదు. గతంలో అన్ని పనులు ఐటీడీఏ ద్వారానే చెంచులకు అందేవి. ఐటీడీఏను మళ్లీ తెరిచి చెంచులను వారి అభివృద్ధిన కాపాడాలి.

ఉడుతనూరి నరసింహ ,చెంచు సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బల్మూరు.

## అంజనగిరిలో బీఆర్ఎస్ ప్రచారం

నవ తెలంగాణ- వనపర్తి రూరల్

అంజనగిరిలో బీఆర్ఎస్ ప్రచారం చేశారు. అంజనగిరి గ్రామం లో నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి గడప గడప తిరిగి ప్రజల కష్టాలు వింటూ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి చేసినటువంటి అభివృద్ధి పనులను చేసిన విషయాలు గ్రామ ప్రజలకు చెబుతూ ఎస్ఎన్ఆర్ కారు గుర్తుకే ఓటు వేద్దాం భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామ పారిశుద్ధ కార్మికులు ఇద్దరే ఉండడం వల్ల పనులు నిర్వహించలేకపోతున్నామన్నారు. మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి వారికి ఇంకొక మనిషిని అరేంజ్ చేసుకోండని అతని జీతం నేను ఇస్తానని చెప్పినందువల్ల మాట కట్టుబడి మూడు నెలల జీతం మంత్రి ఆదేశాల మేరకు 27,000 ప్రమోద్ రెడ్డి పరిశుద్ధ కార్మికునికి అందజేశారు.కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## కేసీఆర్, నిరంజన్ రెడ్డి లకు పాలాభిషేకం



నవతెలంగాణ -వనపర్తి రూరల్

మినీ అంగన్వాడీలను అప్గ్రేడ్ చేస్తూ సీఎం కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా వనపర్తి జిల్లా మినీ అంగన్వాడీ టీచర్లు వనపర్తి జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు వి గోపిక మాట్లాడుతూ మినీ అంగన్వాడీలుగా ఇన్ని రోజులు మేము ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నామని మా సమస్యలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కి వనపర్తి నియోజకవర్గం అంగన్వాడీల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర అధ్యక్షురాలు వరలక్ష్మి ఆధ్వర్యంలో మంత్రికి విన్నవించగా మంత్రి సానుకూలంగా స్పందించి తక్షణమే మీ సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తారని చెప్పడం జరిగిందని అతి తొందరలోనే మా మినీ అంగన్వాడీలను అప్ గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకోవడం మాకు చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సీఎం దృష్టికి తీసుకొని పోవడం ఈరోజు సీఎం నుండి అప్ గ్రేడ్ చేయడం మా అదృష్టంగా భావిస్తు కెసిఆర్ కు రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా బి.ఆర్.ఎస్ అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ గట్టి యాదవ్ బారాస అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ జిల్లా కార్మిక విభాగం అధ్యక్షుడు విప్పటూరి విక్రమ్, మినీ అంగన్వాడీల ఉపాధ్యక్షులు పి పుష్పలత, వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షు లు యం సరోజ, కవితా, కళ్యాణి, నీతూ, సుమిత్ర, ప్రియ, జయ, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆపన్న హస్తం ' మేఘారెడ్డి '



నవతెలంగాణ- పెబ్బేరు

ఆపదలో ఉన్నవారికి అప్పన్న హస్తం ఇస్తూ ఆర్థికంగా సహకరిస్తున్నారు వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేత మెగా రెడ్డి. ఆదివారం మండల పరిధిలోని బునియాదిపురం గ్రామంలో దశరథ గౌడ్, బాలరం గౌడ్ లకు అపెండెక్స్ ఆపరేషన్ ఇంకొకరికి కాళ్ల ఫ్యాచర్ అయినా విషయం తెలుసుకొని, బునియాదిపురం గ్రామ మాజీ సర్పంచ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ మేఘారెడ్డి దృష్టికి తీసుకువెల్లగా, మానవతా హృదయంతో స్పందించిన వనపర్తి నియోజకవర్గ నేత మేఘారెడ్డి బాధితులు దశరథ గౌడు? 5000/-(ఐదువేలు) బలరాం గౌడ్ ? 5000/-(ఐదువేలు) రూపాయలను నేడు గ్రామ యువకుల ద్వారా అందచేయించారు.మేఘారెడ్డి ఆపద సమయంలో తమకు చేసిన ఈ సహాయానికి గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్ బాధిత కుటుంబాలతో పాటుగా, గ్రామ యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్, గ్రామ మాజీ సర్పంచ్ నరేందర్, గ్రామయూత్ అధ్యక్షుడు బొగ్గుల సురేష్ యాదవ్, గ్రామ అధ్యక్షుడు నాగన్న, డైరెక్టర్ అచ్చన్న నాయుడు, లక్ష్మన్న, కురుమన్న, ఆంజనేయులు, కృష్ణయ్య గౌడ్, బాలకృష్ణ, శివరాజు, తదితరులు పాల్గొన్నారు.

## 'ఓటరు నమోదులో అవకతవకలు ఉండరాదు '

నవతెలంగాణ -మదనాపురం

ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకూడదని తహశీల్దార్ అబ్రహాం లింకన్ అన్నారు.మదనాపురం పట్టణంతో పాటు దుప్పల్లి,అజ్జకొలు,గోపన్ పేట తదితర గ్రామాల్లో ఆదివారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు.ఓటరు నమోదు కోసం వస్తున్న దరఖాస్తుదారులకు అవగాహన కల్పించాలన్నారు.అనంతరం రెండ్రోజులుగా జరిగిన దరఖాస్తులపై ఆరా తీసి పలు అంశాలపై వివరించారు.కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అశోక్ కుమార్, లైబ్రేరియన్ లక్ష్మన్న,ఆయా గ్రామాల బీఎల్ఓ లు,నాయకులు పాల్గొన్నారు.



# జీపీలకు సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను అమలుచేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు ఎం.రాజు




నవతెలంగాణ- వనపర్తి రూరల్

జీపీలకు సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను అమలుచేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు ఎం.రాజు అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా ముఖ్య కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ముందుగా బి.నరేందర్ శాస్త్రీయ ఆలోచన అనే అంశంపై బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 34 రోజులు పాటు సమ్మె నిర్వహించిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను ప్రభుత్వం విరమింప చేస్తూ, న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి నెల రోజులు గడుస్తున్నా, ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోవడం సరైనది కాదన్నారు. జీవో నెంబర్ 51 సవరించాలని. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి పాత కేటగిరీలన్నిటిని యధావిధిగా కొనసాగించాలన్నారు. విధినిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు. సూర్యవంశం రాము, గోపాలకృష్ణ, జిల్లా నాయకులు నందిమల్ల రాములు. మధు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. వెంకటయ్య, బాలకృష్ణ చారి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు. పుష్ప. నాగమ్మ. రాములమ్మ. లక్ష్మయ్య. శివరాజు,దాసు. చంద్రశేఖర్, రామచంద్రయ్య. హనుమంత్, భగవంతు ,కథర్,శ్రీను. వివిధ గ్రామాల కార్మికులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ టికెట్ కు పలువురు దరఖాస్తు

నవతెలంగాణ- ఆత్మకూర్

మక్తల్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ నుండి పార్టీ అధిష్టానం మేరకు ఎమ్మెల్యేకు పోటీ చేసే పలువురు కాంగ్రెస్ నాయకులకు అభ్యర్థులుగా దరఖాస్తు చేసుకోవాలని కోరడంతో మక్తల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ప్రధానంగా వాకిటి శ్రీహరి, కే ప్రశాంత్ కుమార్ రెడ్డి ,నాగరాజు గౌడ్ ,పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి.వాకిటి శ్రీహరి., ఇతను మక్తల్ పట్టడానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇతను సర్పంచ్ మరియు ఎంపీపీ ,జడ్పిటిసి ఫ్లోర్ లీడర్‌గా ప్రజాప్రతినిధుల పదవులను నిర్వహించారు. అలాగే మక్తల్ మండల పరిధిలోని గ్రామాలలో ప్రజలకు సువ రిచితులు, నియోజకవర్గంలోని ఊ ట్కూర్,మాగనూరు ,కృష్ణ ఈ మండలాలలో ఎక్కువగా ప్రజా సంబంధాలు కలవు. అమరచింత నియోజకవర్గం రద్దు కావడంతో ఆ నియోజకవర్గంలో కొత్తగా కలిసిన మండలాలు నర్వ, అమర చింత ,ఆత్మకూరు, మండలాలలో ఈ మండల ప్రజలకు ఇతను కొత్త పరిచయం.కే ప్రశాంత్ కుమార్ రెడ్డి.ఇతను స్థలం మరికల్ మండలం తీలేరు గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే



కె వీరారెడ్డి కుమారుడు, వీరారెడ్డి చనిపోయారు. గతంలో అమర చింత నియోజకవర్గం నుంచి రెండు పర్యాలు ఎమ్మెల్యేగా వీరారెడ్డి గెలిచి పరిపాలన కొనసాగించాడు .ప్రస్తుతం అమరచింత నియోజకవర్గం రద్దయినది, కనుమరుగయినది. ప్రస్తుతం నియోజకవర్గంలోని మండలాల్లో ఆత్మకూర్ ,అమరచింత, నర్వ ,మక్తల్ నియోజకవర్గంలో కలిసినాయి.అయితే గతంలో ఈ మండలాల్లో వీరారెడ్డికి ప్రజాభిమానులు ఎక్కువగా ఉన్నారు.దానితో ఆయన కుమారుడు కె ప్రశాంత రెడ్డిని ఆయన అభిమానులు రంగంలోకి తీసుకువచ్చారు. మక్తల్ ,మాగనూరు, ఉట్కూర్, కృష్ణ, ఈయనకు కొత్త పరిచయం, ఎందుకంటే గతంలో నియోజకవర్గంలో రద్దు కావడంతో ఈ మండలాలు లేవు కనుక మక్తల్, మాగనూరు ,కృష్ణ, ఉట్కూర్ మండలాలకు కొత్త పరిచయం.ఈయన కూడా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. నాగరాజు గౌడ్., ఇతని సొంతం అమర చింత పట్టణానికి చెందిన రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు ఇటీవల గత కొంతకాలం నుండి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇతను కూడా కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా దరఖాస్తు చేసుకోవడం జరిగింది. పోలీస్ చంద్రశేఖర్.,ఇతను నర్వ మండలం పెద్ద కడుమూరు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ,ఇతరు ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీ వివిధ కార్యక్రమాలలో పాల్గొని పార్టీ కోసం కృషి చేస్తున్నారు ,ఇతను కూడా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

## పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు K.Suresha Cahry S/o K.Buchaiah, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీ కరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 28-08-2023 నుండి 31-08-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లై యింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

plot no.24,with plot area 138.8 Sq.yards,in Block no.13 situated at Atmakur town, Wanaparthy dist., **bounde d by ;**
**East:**20 feet wide road.
**West:**Land of Shivaiah Setty
**North:**plot no.25
**South:**plot no.23.

**B.GOPALREDDI,**
**ADVOCATE,**
**VALLABHNAGAR**
**WANAPARTHY**
**9490007106**

## నేడు చలో కలెక్టరేట్

నవతెలంగాణ- పెబ్బేరు

కేంద్ర ప్రభుత్వం రద్దుచేసిన 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం. 1979 అంతర్రాష్ట్ర కొనసా కార్మికుల చట్టాలను పునరుద్ధించాలని. పెంచిన నిర్మాణ రంగంలో వాడే ముడి సర్కుల ధరలను తగ్గించాలి సీఐటీయూజిల్లా అధ్యక్షులు ఎం రాజు పిలుపునిచ్చారు. అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మోటార్ సైకిల్స్ ను వెంటనే ఇవ్వాలి. పెండింగ్ క్లైమాక్స్ నిధులు విడుదల చేయాలి.కార్డు ఉన్న కార్మికుడికి సొంత ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలి. సోమవారం జరిగే కలెక్టర్ కార్యాలయం ధర్నాను విజయవంతం చేయాలని తెలిపారు.

## 2న రక్తదాన శిబిరం

**రేవల్లి :** రేవల్లి మండలం గౌరీదేవి పల్లి గ్రామంలో వచ్చే సెప్టెంబర్ 2న జనసేన పార్టీ నాయకుడు " పవన్ కళ్యాణ్ " జన్మదిన సంద ర్భంగా, పార్టీ కార్యకర్తలు గ్రామప ంచా యతీలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు కేతనమోని సంతోష్ తెలిపారు. కావున పెద్దలు, యువకులు ఎవరైనా రక్తదానం చేయాలనుకుంటే ముందు కురావాలని తెలిపారు. ఈ కార్యక్రమం మొత్తం కొరుపాల విజయ్ తమ ఆధర్వంలో జరుగు తుందని చెప్పారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి, ఇతరత్రా జబ్బుల తో బాధ పడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందన్నారు. రక్తదానం చేసి అటువంటి



వారి ప్రాణాలు కాపాడటం ద్వారా మనకు కూడా మంచి చేపడుతుందన్నారు. రక్త శిబిరంలో పాల్గొని డొనేషన్ చేసిన వారికి ఎప్పుడైనా మీరు ఎక్కడైనా లొకేషన్ లో ఉన్న ఏ ( బ్లడ్ ) గ్రూప్ అయినా అత్యవసరం పడితే, ఆపదలో ఉన్న వారి ప్రాణాలు రక్షించడానికి ఈ శిబిరాల ద్వారా సేకరించిన రక్తం ఉపయోగపడుతుందని తెలిపారు. డొనేషన్ చేసినవారు అత్యవసరంలో ఏ ( బ్లడ్ ) గ్రూప్ అయినా అవసరం పడితే నాకు చెప్పండి నేను దగ్గర ఉండి ఎక్కడైనా సరే ఫ్రీగా ఇప్పిస్తానని భరోసా ఇచ్చారు.

## పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Kavali Varalaxmi W/o Kavali Durga Prasad, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీ కరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 28-08-2023 నుండి 31-08-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లై యింట్ ఆఫీసు నందు గాని తెలి యజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

Residential house plot No.7an extent of 88.88 sq.yards,in sy.no.379yel situated within the limits of Chityala Village of Wanaparthy Mandal & Dist., **boun ded by ;**
**East:**20 ft road
**West:**plot of others
**North:**plot no.6
**South:**plot no.7/part

**ADVOCATE**
**K. CHANDRA MOULI**
MAhaboob nagar
cell no: 9440330760

## పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Mallesh Mitta S/o Thimmappa, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీ కరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 28-08-2023 నుండి 31-08-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

The Plot No.49 in Sy.No.678 piki extent of 88.8 Square Yards situated ieeja sivar and Mandal,Jogulamba Gadwal District.,**bou nded by ;**
**East:**plot no.50
**West:**plot no.48
**North:**Road
**South:**plot no.40

**ADVOCATE**
**B.SATYANARAYANA**
cell no : 9440776007

వాయు సేనలో...

# ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వాయు సేనలో ఉద్యోగ నియామక ర్యాలీ ని సెప్టంబర్, 15వ తేదీన సికింద్రాబాద్ లోని ఏయిర్ ఫోర్స్ స్టేషన్ లో నిర్వహించనున్నట్లు వింగ్ కమాండర్, రిక్రూట్ మెంట్ ఆఫీసర్ హురుప్రిత్ అత్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. వాయు సేనలో ఉద్యోగం పొందాలనకునే నిరుద్యోగ యువత కు ఇది ఒక సువర్ణావకాశం అని తెలిపారు. కేవలం దక్షిణ భారత దేశానికి మాత్రమే ఈ ఓపెన్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అగ్నివీర్ వాయు కింద ఈ నియామకాలు ఉంటాయని తెలిపారు. సెప్టెంబర్ 15వ తేదీన సికింద్రాబాద్ బేగంపేట్ లోని 12 ఎయిర్ మెన్ సెలక్షన్ సెంటర్, ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో జరిగే ఓపెన్ ర్యాలీ నియామకాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు మాత్రమే హాజరు అవుతారని తెలియజేశారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయను సూచించారు. మరిన్ని వివరాలకు %http://agnipathvayu.cdac.in/AV%/ లింకులు చూడవచ్చునని తెలిపారు

**SUMMONS FOR APPEARANCE OF THE RESPONDENTS**
**IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE AT WANAPARTHY**
**L.A.NO. 158 OF 2022 IN O.S. NO. 32 OF 2013**

**Between:**
Smt B. Premaleela W/o Rangaswamy R/o Wanaparthy
... Petitioner/Plaintiff
**AND**
1. B. Vijaya Babu S/o Late Sunkanna @ Prabhakar R/o 33-133, Opp. Hanuman Temple, Vallabhnagar, Vaddegeri Wanaparthy town.
2. Smt. A. Swaroopa Rani W/o R. Jotham Raj R/o Kurnool
...Respondents /Defendants

To
1. B. Vijaya Babu S/o Late Sunkanna @ Prabhakar R/o 33-133, Opp. Hanuman Temple, Vallabhnagar, Vaddegeri Wanaparthy Town.

Take notice that the said Plaintiff Smt. B. Premaleela filed I.A. 158/2022 for passing final decree against you for recovery of an amount of Rs. 1,81,300/- by selling the schedule mortgaged house on 33-133. vaddegeri wanaparthy. Several times notices sent to you to the above addresses ware not served. As such the court ordered to serve the notice through paper. Hence you are hereby summoned to appear in the abvoe court in person or by pleader duly instructed and able to answer all material questions relating the claim or who shall be appointed, able to answer the question on **30-08-2023 at 10.30 a.m** In default the case will be heard and determined in your absence.

// **BY ORDER OF THE COURT**//
**B. GOPAL REDDI**
Advocate,
Vallabhnagar, Wanaprthy
Cell : 9490007106

## పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి



నవతెలంగాణ పెబ్బేరు

పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. ఆదివారం రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశానుసారం పెబ్బేరు పట్టణ పరిధిలోని 1 వ వార్డ్(అంబేద్కర్ నగర్) లో ప్రతి ఆదివారం 10 గంటలకు 10 నిమిషాలకు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్-పర్సన్ వార్డ్ అంత తిరుగుతూ మురికికాల్వలను శుభ్రం చేయించడం, రహదారులను శుభ్రం చేయడం,యాంటీ లార్వా స్ప్రే మరియు బ్లీచింగ్ పౌడర్ మురికి కాల్వలో చల్లడం వంటి పలు పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్-పర్సన్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల వల్ల ప్రబలే విష జ్వరాల బారిన పడకుండా మురికి కాలువలను,పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి పరిసరాలలో నీరు నిలవకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి, ఉమావతి, శివ మున్సిపల్ సిబ్బంది పలువురు కాలనివాసులు పాల్గొన్నారు.

## పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు M.srikanth s/oM.chandra shekar, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీ కరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 28-08-2023 నుండి 31-08-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లై యింట్ ఆఫీసు నందు గాని తెలి యజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

H.No.33-74/1,with plot area 83.33 Sq.yards,situated at Panagal road veedhi,Wanaparthy town Muncipality & Dist., **bounde d by ;**
**East:**House of Krupadanam.
**West:**30 feet road.
**North:**plot of Rajeshwar Thammula.
**South:**Remaining house of Meharaja Sulthana.

**B.GOPALREDDI,**
**ADVOCATE,**
**VALLABHNAGAR**
**WANAPARTHY**
**9490007106**

## పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు MD.Siraj S/o MD.Ibrahim, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీ కరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 28-08-2023 నుండి 31-08-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లై యింట్ ఆఫీసు నందు గాని తెలి యజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

Residential house plot No.107,an extent of 133.33 sq.yards,in Sy.No.130/AA,130,171/AA,171/E,174,130/A5/3,130/Vu3,130/A1/1,130/A5/2,130/Vu2/130/A1/2,130/A5/1,130Vu/1,130/A1/2,169,172,173,166/A,167 situated within the limits of Appayaipally village,Wanaparthy Mandal,Wanaparthy Dist., **bounded by ;**
**East:**House of R.Ramulu & Thirupathi
**West:**House of Krishna,12 ft CC road
**North:**House of Thourya,12 ft CC road
**South:**open place of Surya

**ADVOCATE**
**K. CHANDRA MOULI**
MAhaboob nagar
cell no: 9440330760

## పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు K.Madhan Mohan Shama S/o K.Kishan, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీ కరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 28-08-2023 నుండి 31-08-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

Dismantled house No.6-73/1,mud house, an extent of 257.36 sq.yards,situated within the limits of Kethepally Village,Pangal Mandal,Wanaparthy Dist.,**boun ded by ;**
**East:**way to Narsimha Reddy doddi
**West:**house of.T.Ram Reddy
**North:**20 ft road
**South:**open place of G.Dharma Reddy

**ADVOCATE**
**K. CHANDRA MOULI**
MAhaboob nagar
cell no: 9440330760

## పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Vaddeman Prasad S/o Izrali, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీ కరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 28-08-2023 నుండి 31-08-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లై యింట్ ఆఫీసు నందు గాని తెలి యజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

Residential house plot No.3/1,total extent of 113.33 sq.yards,in sy.no.112,situated within the limits of Naganool Village,Nagarkurnool Mandal & Dist.,**boun ded by ;**
**East:**plot no.2
**West:**plot no./2
**North:**land of others
**South:**20 ft road

**ADVOCATE**
**K. CHANDRA MOULI**
MAhaboob nagar
cell no: 9440330760

## పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు D.Ramachandraiah s/oD.hanumanthu, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీ కరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 28-08-2023 నుండి 31-08-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లై యింట్ ఆఫీసు నందు గాని తెలి యజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

Residential house plot No.2 & 11,total extent of 444.44 sq.yards,in sy.no.168,situated within the limits of Tadiparthy Village, Gopalpet Mandal,Wanaparthy Dist., **boun ded by ;**
**East:**plot no. 3 & 10
**West:**plot no. 1 & 12
**North:**20 ft CC road
**South:**100 ft main R & B road leading from Bijinepally to Wanaparthy

**ADVOCATE**
**K. CHANDRA MOULI**
MAhaboob nagar
cell no: 9440330760

## పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Reddicherla Ramdevi W/o Pusapati Sruapanarayana Raju,వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 28-08-2023 నుండి 31-08-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలి యజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

Residential house Plot No.98,an extent of 133.33 sq.yards,in Sy.No.130/AA,130,171/AA,171/E,174,130/A5/3,130/Vu3,130/A1/1,130/A5/2,130/Cu2,130/A1/2,130/A5/1,130/Vu1,130/A1/2,169,172,173,166/A,167 situated within the limits of Appayaipally Village,Wanaparthy Mandla,Wanaparthy Dist.,**bou nded by ;**
**East:**plot no.99
**West:**plot no.97
**North:**20 ft road
**South;** plot no.107

**ADVOCATE**
**K. CHANDRA MOULI**
MAhaboob nagar
cell no: 9440330760

## పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Rangu Manohar S/o Rangu Chinna Laxmanna, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 28-08-2023 నుండి 31-08-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలి యజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

Residential house Plot No.13,an extent of 133 sq.yards,Plot No.13p,an extent of 134.02 sq.yards total extent 267.02,sq.yards,in Sy.No.207UUb/1/1,207UUb/2/1/2,&207/UUa /1/1/2 situated within the limits of Nandimala Village,Amarchintha Mandla,Wanaparthy Dist.,**bou nded by ;**
**East:**plot no 12/p,12
**West:**33 ft road
**North:**plot no.14/p
**South;** others plot

**ADVOCATE**
**K. CHANDRA MOULI**
MAhaboob nagar
cell no: 9440330760

## పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Bandaru Srikanth S/o Bandaru Venkatswamy, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీకరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లైయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ నుంచి 28-08-2023 నుండి 31-08-2023 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

**SCHEDULE OF THE PROPERTY**

Residential house Plot No.12,an extent of 134.02 sq.yards,Plot No.12p, an extent of 133 sq.yards total extent 267.02,sq.yards,in Sy.No.207UUb/1/1,207UUb/2/1/2,&207/UUa /1/1/2 situated within the limits of Nandimala Village,Amarchintha Mandla,Wanaparthy Dist.,**bou nded by ;**
**East:**33 ft road
**West:**plot no.13,13/p
**North:**plot no.11
**South;** others plot

**ADVOCATE**
**K. CHANDRA MOULI**
MAhaboob nagar
cell no: 9440330760

నవతెలంగాణ
నాగర్‌కర్నూల్
సోమవారం 28-08-2023 3

## నేడు విద్యార్థులకు ఇంటర్వ్యూలు



పెద్దకొత్తపల్లి : ఈనెల 28న సోమవారం స్థానిక సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపీసీ విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు టీఎస్ డబ్ల్యూఆర్ ఎస్ జేసీ ప్రిన్సిపల్ అకుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్వ్యూలకు వచ్చే అభ్యర్థులు 2022-23 సంవత్సరంలో మొదటి సంవత్సరం చదివేందుకు అర్హత కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు తమ తల్లిదండ్రులతో పాటు ఎస్ఎస్సీ టీసీ, బోనఫైడ్, కులం, ఆదాయం, రేషన్ కార్డు, ఆధార్ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు నాలుగు ఫోటోలను తీసుకొని హాజరుకావాలని ప్రిన్సిపల్ అకుల్ కోరారు. ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థులకు, తల్లిదండ్రులను కోరారు.

## నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం

మహబూబ్‌నగర్ డెస్క్ : వాయుసేనలో ఉద్యోగ నియామక ర్యాలీని సెప్టెంబర్ 15న సికింద్రాబాద్‌లోని ఏయిర్ ఫోర్స్ స్టేషన్‌లో నిర్వహించామని వింగ్ కమాండర్, రిక్రూట్‌మెంట్ ఆఫీసర్ హురుప్రీత్ అత్వాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాయుసేనలో ఉద్యోగం పొందాలనుకునే నిరుద్యోగ యువతకు ఇది ఒక సువర్ణావకాశమని తెలిపారు. కేవలం దక్షిణ భారతదేశానికి మాత్రమే ఈ ఓపెన్ ర్యాలీ నిర్వహించామని తెలిపారు. అగ్నివీర్ వాయు కింద ఈ నియామకాలు ఉంటాయని తెలిపారు. సెప్టెంబర్ 15న సికింద్రాబాద్ బేగంపేట్ లోని 12 ఎయిర్ మెన్ సెలక్షన్ సెంటర్, ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో జరిగే ఓపెన్ ర్యాలీ నియామకాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు మాత్రమే హాజరవుతారని తెలిపారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయను సూచించారు. మరిన్ని వివరాలకు http://agnipathvayu.cdac.in/AV నోటిఫికేషన్ లింక్‌లో చూడవచ్చన్నారు.

## ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను స్వాగతిస్తున్నాం



కొల్లాపూర్ : కాంగ్రెస్ ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను స్వాగతిస్తూ ఆదివారం కొల్లా పూర్ మండలంలో సంఘం కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో తెలంగాణ దళిత దండు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బచ్చలకూర బాలరాజు మాట్లాడారు. చేవెళ్ల సభలో కాంగ్రెస్ తీసుకున్న డిక్లరేషన్ దళితుల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే విధంగా ఉందన్నారు. కాంగ్రెస్ జనాభా థమా షా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ 18శాతం రిజర్వేషన్లు పెంచడం ఏబీసీడీ వర్గీకరణ చేయడం, అంబేద్కర్ అభయ హస్తం ప్రతి కుటుంబా నికి 12లక్షల ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇళ్లకు ఎస్సీ, ఎస్టీలకు ఆరు లక్షలు ఆర్థిక సాయం వర్తింపజేయనుందన్నారు. బీఆర్ఎస్ గుంజుకున్నా భూముల్ని తిరిగి ఇస్తాం లేదా అసైన్మెంట్ భూములకు నష్టపరిహారం అందిస్తామన్నారు. విద్య జ్యోతులు పథకం ద్వారా పది పాస్ అయిన విద్యార్థులకు పదో తరగతి పాసైన రూ.10వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.15వేలు, డిగ్రీ పాసైన రూ.25వేలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్‌కు లక్ష రూపాయలు అందజేస్తామన్నారు. అన్ని కాంట్రాక్టర్లు ఎస్సీలకు 18శాతం, ఎస్టీలకు 12శాతం ప్రైవేటు విద్యా సంస్థల్లో రిజర్వేషన్ వర్తింపజేయడం శుభ పరిణామన్నారు. మాల మాదిగ, ఇతర కులాలకు మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేయనుందన్నారు. ఎస్సీ, ఎస్టీలపై 12అంశాల పైన నిర్ణయం తీసుకోవడం, చేవెళ్ల సభలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే, రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రకటించిన అంశాలను స్వాగతిస్తున్నామన్నారు.

## 'సమాన పనికి సమాన వేతనం కల్పించాలి'



మహబూబ్‌నగర్ డెస్క్ : సమాన పనికి సమాన వేతనం కల్పించాలని కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ కమిటీ నూతన అధ్యక్షుడు రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం సమగ్ర శిక్ష అభియాన్‌లో కాంట్రాక్టుతో పాటు పలు హోదాల్లో పనిచేస్తున్న 21వేల మంది ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీంతో తమకు ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనాన్ని అమలు చేయాలని అన్ని జిల్లాల్లో నూతన కార్యవర్గాలు ఏర్పడ్డాయి ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లాలో నూతన అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమగ్ర శిక్ష ఒప్పంద పద్ధతిలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో క్లస్టర్ రిసోర్స్ ఉద్యోగులు ఇచ్చిన పిలుపు మేరకు ఎస్పీడీ కార్యాలయం వద్దకు సమగ్ర శిక్ష ఒప్పంద పద్ధతిలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, భవిత కేంద్రంలో ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్లు, మండల స్థాయిలో ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు, డీఈ ఆపరేటర్లు, మెసెంజర్లు, పాఠశాలలో పనిచేసే పార్ట్ టైం ఇన్ స్ట్రక్టర్లు, జిల్లా కార్యాలయాల్లో పనిచేసే ఏపీవోలు, సిస్టమ్ అనలిస్ట్, టెక్నికల్ పర్సన్లు, ఆపరేటర్లు, డీఎల్ఎంటీ, అటెండర్లు, కేజీబీవీ, యూఆర్ఎస్ లో పనిచేసే స్పెషల్ ఆఫీసర్లు, పీజీసీఆర్ టీ, సీఆర్టీ, పీఈటీలు, ఏఎన్ఎం, అకౌంటెంట్లు, క్రాఫ్ట్ కంప్యూటర్ టీచర్లు, వాచ్మెన్లు, స్కావెంజర్లు, కుక్‌లకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు. వివిధ హోదాల్లో 21వేలకు పైగా ఉద్యోగులు 15ఏండ్లుగా పనిచేస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నార న్నారు. తెలంగాణలోనే క్రమబద్ధీకరణ చేపట్టలేదని, దేశంలోని ఇతర రాష్ట్రాలైన ఒడిశా, హర్యానా, ఢిల్లీ, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశారన్నారు. 21వేల మంది సిబ్బందిని ఆర్థిక, సామాజిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని తమను క్రమబద్ధీకరించాలని వారు కోరారు. తెలంగాణ సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ కమిటీ నాగర్‌కర్నూల్ జిల్లాలో రాష్ట్ర జేఏసీ ఉపాధ్యక్షులు గంగుల కృష్ణారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా జేఏసీ అధ్యక్షులు కే.శ్రీనివాసులు, నారాయణపేట జిల్లా గౌరవ అధ్యక్షులు నారాయణ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులుగా పదిర రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాజవర్ధన్ రెడ్డి, కోశాధికారిగా మురళి చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, ఉపాధ్యక్షులు కవిత, నాజ్యా నాయక్, సుధాకర్, లక్ష్మణ్ గౌడ్, శ్యామ్ గౌడ్, మీడియా సమన్వయకర్త పాషా, సంయుక్త కార్యదర్శిలు సందీప్, ఉపేందర్ రెడ్డి, శివలింగం, అశోక్, ముఖ్య సలహాదారులు శ్రీను, జైపాల్ నాయక్, రాఘవేందర్, కళ్యాణి, స్వామి, కార్యవర్గ సభ్యులు శోభ, విజయ, శ్రీనివాస్, కుమార్, కురుమయ్య, తిరుపతి, ఆంజనేయులు, ప్రకాష్, అంజి, తిమోతి, రామస్వామి, పెంటయ్య, అధ్యక్షులు మధిర రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు



కొల్లాపూర్ : మండల పరిధిలోని ముక్కిడి గుండం, యన్మన్ బెట్ల తండాలకు చెందిన 40మంది వివిధ పార్టీల నాయకులు, యువకులు, బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొల్లాపూర్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. నాయకులకు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. అందరం కలిసి కట్టుగా బీఆర్ఎస్ కోసం పనిచేయాలన్నారు. కొల్లాపూర్ ప్రాంత అభివృద్ధే మన అందరి ధ్యేయం అని, అందరూ భాగస్వాములు కావాలన్నారు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో భవిష్యత్తులో కొల్లాపూర్ నియోజకవర్గంను అభివృద్ధిలో ముందుకు తీసుకుపోదమన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, నాయకులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడికి 200 గజాల భూమి వితరణ



పెద్ద కొత్తపల్లి : మండల పరిధిలోని దేదినేనిపల్లి గ్రామాల్లో దాదాపు కుటుం బాలకు పైగా ఉన్న మాదిగలు గత 50 ఏండ్ల నుంచి గ్రామంలో జరుపుకునే గ్రామ దేవతల పండుగలు అయిన బోనాల పండుగకు దూరంగా ఉంటున్నారు. మాదిగ లు ఏకమై పోచమ్మ గుడి స్థలం కోసం అదే గ్రామానికి చెందిన పెద్దమనిషి అయిన కోమటి బాబు సేటును పోచమ్మ గుడికి స్థలం ఇవ్వాలని ఆదివారం కోరగా ఆయన స్పందించి ఎస్సీ కాలనీవాసులకు 200గజాల పోచమ్మ గుడి స్థలాన్ని కేటాయించారు. ఎస్సీ కాలనీ వాసులు బాబు సేటు కృతజ్ఞతలు తెలిపారు.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం



కొల్లాపూర్ : కొల్లాపూర్ మున్సిపాలిటీ బోయలపల్లి పరిధిలోని 14 వార్డులో టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు ఆదేశాల మేరకు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాంతారావు ఆధ్వర్యంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జగదీశ్వరుడు, జిల్లా ఓబీ సెల్ అధ్యక్షులు రామ్ యాదవ్, మండల అధ్యక్షులు పరశురాం, గ్రామ అధ్యక్షులు భోగ్యం రాజు, గ్రామ ఉపాధ్యక్షులు శేఖర్, గ్రామ సెక్రెటరీ కురుమయ్య సలహాదారి బి.కృష్ణయ్య, గ్రామ నాయకులు ప్రతి గడప గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ మోసాలను ప్రజలకు తెలిపారు. రుణమాఫీ హామీని అటకెక్కించిండు, ఒక్కో రైతు కుటుంబంపై రెండు లక్షల అప్పుల భారం మోపిండన్నారు. 8మంది పైగా రైతులు ఉసురు తీసుకున్న సీఎం కేసీఆర్, అమరవీరుల త్యాగం చూసి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇస్తే తాగుబోతుల రాష్ట్రంగా చేశారన్నారు. కేసీఆర్‌కి వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇంటికి 5లక్షల సాయం, ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే పెన్షన్ 5వేలు, రాజీవ్ గాంధీ ఆరోగ్యశ్రీ పథకం 5లక్షల వరకు ఉచిత చికిత్స నిరుద్యోగులకు రెండు లక్షలు ఉద్యోగాలు భర్తీ కాంగ్రెస్ సంక్షేమ పథకాలు మరెన్నో వివరించారు. కార్యక్రమంలో టౌన్ యువసేన కాంగ్రెస్ అధ్యక్షులు కురుమయ్య, టౌన్ మైనారిటీ అధ్యక్షులు జహంగీర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాము, టౌన్ 4 వార్డ్ నడివీటి వెంకటస్వామి, టౌన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మధు, చెన్నయ్య, మైనారిటీ నాయకులు మోమద్ పాషా, నరసింహ, రాజేష్ పాల్గొన్నారు.

# అటు.. ఇటు.. చేరికల జోరు

- కొత్తేం కాదు.. పాత వాళ్లే..?
- గుర్తింపు కోసం కార్యకర్తలు, నాయకులు
- అభివృద్ధి హామీలపై చర్చలు విమర్శలు
- ఎమ్మెల్యేలపై కార్యకర్తల వాదోపవాదాలు

నవతెలంగాణ-బల్మూరు

మండల వ్యాప్తంగా ఉన్న సోషల్ మీడియా 'బల్మూరు రాజకీయ చర్చా వేదిక' వాట్సప్‌లో ప్రధానంగా రాబోయే ఎన్నికలకు సంబంధించి మాత్రమే చర్చిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. కేవలం పార్టీలలో చేరికలు మాత్రమే ఎక్కువగా చేస్తూ ఎవరికి తోచిన విధంగా వారు ప్రచారం చేసుకుంటున్నారని గ్రూపులో సైతం సభ్యులు హెచ్చరిస్తున్నారు. ఆయా పార్టీలలో కార్యకర్తలు చేరికలను తమ పార్టీల బలంగా చెప్పుకుంటూ బ్రేకింగ్ న్యూస్ అంటూ పలానా పార్టీకి తీరని దెబ్బ.. అని ఎవరికి వారే సొంత డబ్బా కొట్టుకుంటున్నారని విమర్శిస్తున్నారు. పార్టీలో ఉన్న కార్యకర్తలను, పాత సభ్యులను చేర్చుకుంటూ వారిని పిలిచి కండువాలు కప్పుతూ తమ పార్టీలో ఈరోజు ఇంతమంది చేరారంటూ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఆ పార్టీలో చేరిన సభ్యులు కొత్తవాళ్లు కాదని పాత వాళ్లే అంటూ ఒకరికొకరు కామెంట్లు చేస్తూ ఒరిగేది లేదు.. నష్టం జరిగేది లేదు అంటూ పోటీ పడుతూ గ్రూప్‌లో మెసేజ్‌లు పెడుతున్నారు. మండలంలోని ఆయా





పార్టీల నాయకులు, కార్యకర్తలు ఒకరిని మించి ఒకరు పోటీపడుతూ నాయకుల దృష్టిలో గుర్తింపు తెచ్చుకునేందుకు ఎన్నో విధాలుగా ప్రయత్నిస్తున్నారని.. నాయకులు మాత్రం కిందిస్థాయి కార్యకర్తలను గుర్తించడం లేదని ఈ విషయాన్ని కార్యకర్తలు గమనించడం లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నో సందర్భాలలో కార్యకర్తలుగా పనిచేసిన అనుభవం మాకు ఉన్నదని, మమ్ములను కరివేపాకు లాగా తీసి పక్కకు పడేసిన సందర్భాలు చాలా ఉన్నాయని సీనియర్ కార్యకర్తలు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో గెలిచాక నాయకుల మనోగతం వేరే మారుతుందని కార్యకర్తలను గుర్తించరని తెలిసినప్పటికీ గుర్తింపు కోసం కార్యకర్తలు ప్రయత్నిస్తూనే ఉన్నారని పలువురు చర్చించుకుంటున్నారు. గ్రామాల్లో ఇప్పటికే ఎన్నికల సందడి ప్రారంభమైంది. ఎన్నికల హడావిడితో ప్రతిరోజు ఏదో ఒక పార్టీ నాయకులు ప్రచారం చేస్తూ ఇంటి వద్దకు రావడం పరిపాటిగా మారింది. ఇది గమనిస్తున్న సామాన్య జనం ఈ పార్టీ ఆ పార్టీ మాది అని చెప్పుకోలేక తటస్థంలో ఉన్నారు. నాయకులు, కార్యకర్తలు చేసే హడావుడిని మౌనంగా చూస్తూ గమనిస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినాక అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బల్మూరు మండలానికి చేసిన అభివృద్ధి ఏమిటని వాట్సాప్‌లో ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేవని, భూమిలేని వారికి వ్యవసాయ భూమి కల్పించలేదని, రేషన్ కార్డులు జారీ చేయలేదని, గ్రామాలలో సీసీ రోడ్లు వేయలేదని, దత్తత తీసుకున్న గ్రామాలను సైతం మరిచారని ప్రతిపక్ష వర్గాలు విమర్శిస్తున్నాయి.

'మండలంలో ఖరీఫ్ సీజన్ వర్షాలు మొఖం చాటేయడంతో, వ్యవసాయ పనులు రైతన్నలకు అనుకూలించడం లేదు. పొలాల్లోకి వెళ్లి చేసేది లేక నిచ్చేస్టులైన వారికి రాజకీయ చర్చలు కాస్త.. ఇటీవల ఊరటనిస్తూ వర్షాలు లేవనే దిగులును తగ్గిస్తున్నాయట. ఎన్నికలు రాబోతున్నాయని.. ఎమ్మెల్యే అభ్యర్థులు ఖరారు అయ్యారని గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొన్నదని చెప్పవచ్చు. రాజకీయ నాయకులు, కార్యకర్తలు ఒకరిని మించి ఒకరు హడావిడి చేసేందుకు పోటీ పడుతున్నారు. గ్రామాల్లో ఇళ్ల వద్ద ఉంటున్న ప్రజలను సమీకరిస్తూ నిత్యం కలుస్తూ ఎన్నికల కోలహాలం చేసేస్తున్నారు. మా పార్టీలో చేరండి అంటూ ఈసారి మా పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ ప్రతిరోజు చేరికల కార్యక్రమాలకు ప్రాధాన్యతనిసన్నారు. పార్టీలో చేర్చుకునేందుకు ప్రజల సమీకరణ నిత్య కృత్యమైపోయింది అంటూ చర్చించుకుంటున్న వైనం.'

గతంలో మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ హాయంలో మండలానికి చేసింది ఏమీ లేదని, సాగునీటి విషయంలో ఎలాంటి చొరవ చూపలేదని, ప్రస్తుతం ఉమామహేశ్వర రిజర్వాయర్‌ను నిర్మించేందుకు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రయత్నిస్తున్నారని వాట్సాప్ రాజకీయ చర్చల్లో ఒకరికి ఒకరు విమర్శించుకుంటున్నారు. ఇది ఏమైనప్పటికీ బల్మూరు రాజకీయ చర్చావేదిక సోషల్ మీడియా వాట్సప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై పెద్ద ఎత్తున చర్చలు జరుగుతుండడం విశేషం. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే అభ్యర్థులు గువ్వల బాలరాజు, వంశీకృష్ణ పెద్ద ఎత్తున ప్రచారంలో భాగంగా ఆయా పార్టీలను అధినేతలను, మంత్రులను పిలిపించుకొని సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు.



# ప్రభుత్వ పథకాల వల్లే గ్రామాలు సస్యశ్యామలం

- ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

తెలకపల్లి : తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి పథకాల వల్లే నేడు గ్రామాలు సశ్యామలంగా ఉన్నాయని, అందుకు కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ అని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లక్నారం, గోలగుండం, జమిస్తాపూర్, బొప్పల్లి, ఆలేరు గ్రామాల్లో రెండో రోజు చేపట్టిన పాదయాత్రలో మ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలను గ్రామాలకి వెళ్లి



తెలుసుకుని ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందించడానికి పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ గ్రామాలకు పాదయాత్రగా రావడంపై ప్రజలు, మహిళలు హారతులిచ్చి, బోనాలతో స్వాగతం పలికి తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. గతంలో ఎవ్వరు కూడా ఇలాంటి కార్యక్రమం చేపట్టలేదని తమకున్న సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే తమ వద్దకు వచ్చి అడిగి తెలుసుకుని పరిష్కారం చేస్తుండడం ఎంతో ఆనందమని ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఎన్నో రకాల సంక్షేమ ఫలాలను అందించారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అభివృద్ధి పథకాల వల్లే గ్రామాలు నేడు గ్రామాలలో మౌలిక వసతులు కల్పన జరిగి అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ప్రజా సమస్యలన్నింటినీ తెలుసుకొని సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలను పరిష్కరించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు,



ఎంపీపీ కొమ్ము మధు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు జి.మాధవరెడ్డి, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## 'గద్దర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి'

మహబూబ్‌నగర్ డెస్క్ : గద్దర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రముఖ రచయిత హిమజ్వాల అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సింగిల్ విండో హాల్‌లో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో గద్దర్ యాదిలో ఒకరోజు కవిత, పాట, మాటగా సంస్మరణ సభ కవి ఎదిరెపల్లి కాశన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కవులు, కళాకారులు, అభిమానులు, నాయకులు నివాళులు అర్పించారు. గద్దర్ పాటలు, మాటలతో సభ జనరంజకంగా ఆయన జ్ఞాపకాలను పాటలను పాడుకున్నారు. ఈ సభలో ముఖ్యఅతిథి హిమజ్వాల మాట్లాడుతూ ప్రజా గాయకుడు గద్దర్ అమరజీవని ఆయన పాట, మాట యాది మరువలేనిదని ప్రజల ఆశయ సాధన కోసం మనం పునరంకితం కావాలన్నారు. ప్రజల కోసం సమాజంలో ఉన్న పనిముట్లను ఆయుధాలుగా తయారు చేసుకొనే విధంగా తన పాటల ద్వారా యుద్ధానికి సిద్ధమయ్యేలా చైతన్యం చేసిన గొప్ప ప్రజాకవి గాయకుడన్నారు. ఆయన జీవితమంతా జనం కోసం పరితపించిన గొప్ప మహనీయుడని త్యాగజీవని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో సమాజంలో అట్టడుగు వర్గాల మార్పుకోసం కవులు, రచయి



తలు, అభిమానులు, నాయకులు కృషి చేయా లని కోరారు. కార్యక్రమంలో జెట్టిధర్మరాజు, వనపట్ల, సుబ్బయ్య, కందికొండ మోహన్, వహీద్‌ఖాన్, కల్వకోల్ మద్దిలేటి, ఆనంద్‌జీ, ఆర్.శ్రీనివా సులు, ముచ్చర్ల దినకర్, జక్కాగోపాల్, లక్ష్మణ్, వెంకటపతి, మురళి, ఉదయ్, దేవానందం, అబ్దుల్లా ఖాన్, నాగవరం బాల్‌రాం, సుభాష్, కోటి నవీన్, విరజాజి రెడ్డి పాల్గొన్నారు.

# పూర్వపు వీఆర్వోల సమస్యలను కేంద్ర కమిటీకి దృష్టికి తీసుకెవెళ్తాం

- జిల్లా టీజీఓ ప్రధాన కార్యదర్శి బగవేణి నర్సింహులు

నవ తెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

పూర్వపు వీఆర్వోల సమస్యలను టీజీవో కేంద్ర కమిటీకి దృష్టికి తీసుకెవెళ్తామని నాగర్‌కర్నూల్ జిల్లా టీజీఓ ప్రధాన కార్యదర్శి బగవేణి నర్సింహులు అన్నారు. ఈ సందర్భంగా వీఆర్వోల సంఘ ప్రతినిధులు రమేష్, రఘు మాట్లాడుతూ రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో చాలా సంవత్సరాలుగా వీఆర్వోలుగా పనిచేసి డిపార్ట్‌మెంట్ పరీక్షలు/సర్వేయర్ టెస్ట్/అకౌంట్ టెస్ట్ ఉత్తీర్ణులైన అర్హులైన అభ్యర్థులకు అదే రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్,/రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రమోషన్లకు అర్హులుగా ఉన్నా కూడా వారిని వివిధ డిపార్ట్‌మెంట్‌లలో రీడిప్లయ్మెంట్ చేసి వారికి దక్కాల్సిన ప్రమోషన్లు దక్కలేదని పూర్వపు వీఆర్వోల సంఘ ప్రతినిధులు రమేష్, రఘు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం తమ సమస్యల పరిష్కారానికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం తోడ్పాటు అందించాలని నాగర్‌కర్నూలు జిల్లా టీజీవో ప్రధాన కార్యదర్శి బగవేణి నరసింహులుకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవిన్యూ శాఖలో తాము పని చేసిన సీనియార్టీని పరిగణలోకి తీసుకోకుండా రీడిప్లయ్మెంట్ చేసిన డిపార్ట్‌మెంట్‌లో జీరో సర్వీస్ లెక్కించి, తమకు అన్యాయం చేస్తున్నారన్నారు. రెవెన్యూ శాఖలో పనిచేసిన వీఆర్వోల సర్వీసును పరిగణలోనికి తీసుకొని అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. వీఆర్వోలుగా పని చేస్తూ మరణించిన వారి కుటుంబాలకు కారుణ్య నియామకాలు



వెంటనే చేపట్టాలని వినతి పత్రంలో తెలిపారు. పై అంశాలను సాధించుకొనుటకొరకు టీజీవో అసోసియేషన్ తరఫున పూర్తి సహాయ సహకారాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. నాగర్‌కర్నూలు జిల్లా టీజీవో ప్రధాన కార్యదర్శి భగవేణి నరసింహులు ఈ సమస్యలన్నీ టీజీవో సెంట్రల్ కమిటీ గౌరవ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణకు వెంటనే ఫోను ద్వారా తెలిపారు. సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ స్పందిస్తూ వీఆర్వోల సమస్య ల పరిష్కారం కోసం టీజీవో సంఘ పరంగా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో రఘు, రమేశ్, మొక్తాల శ్రీనివాసులు, సుధాకర్, నాగయ్య, వెంకటేష్, బాలరాజు, నరసింహ, రాజేష్, శ్రీను ఉన్నారు.

## బీసీ డిక్లరేషన్ ప్రకటించని పార్టీలను ఓడిస్తాం.!!



మహబూబ్‌నగర్ డెస్క్ : బీసీ డిక్లరేషన్ ప్రకటించని పార్టీలను ఓడిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆ సంఘం కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బీసీ ఓట్లతోనే గెలిచిన ప్రభుత్వాలు బీసీలను పట్టించుకోకుండా జనాభా దామాషా ప్రకారం బీసీల వాట బీసీలకు కల్పించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాటకాలు ఆడుతున్నాయన్నారు. బీఆర్ఎస్ ఇటీవల ప్రకటించిన 115 ఎమ్మెల్యే సీట్లలో కేవలం బీసీలకు 23 సీట్లు కేటాయించి బీసీలను అవమానపరచిందని మండిపడ్డారు. ఇప్పటికైనా పునర్ సమీక్షించి బీసీల జనాభా దమాషా ప్రకారం సీట్లు కేటాయించి ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. శనివారం చేవెళ్ల సభలో ఆల్ ఇండియా కాంగ్రెస్ ప్రకటించినటువంటి ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ మాదిరిగానే బీసీలకు వారి జనాభా తమాషా ప్రకారం ఉదయపూర్ డిక్లరేషన్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలను విస్మరించిన పార్టీలు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమన్నారు. ప్రధాన రాజకీయ పార్టీలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వచ్చే ఎన్నికలలో జనాభా దామాషా ప్రకారం 60 ఎమ్మెల్యే టికెట్లు, 8 పార్లమెంటు టికెట్లు బీసీలకు కేటాయించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా 50శాతం రిజర్వేషన్ ప్రకటించాలని రాజకీయ విద్యా ఉద్యోగాలలో కాంట్రాక్టర్లలో భాగ్య స్వామ్యం చేస్తూ సగభాగం సమాన వాటా కల్పించాలని మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీల ఓట్లు లేకుండా ఏ రాజకీయ పార్టీ విజయం సాధించలేదని ఈ విషయాన్ని గుర్తించి ప్రధాన రాజకీయ పార్టీలు గుర్తించి బీసీ డిక్లరేషన్ ప్రకటించి ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం బీసీల విషయంలో చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన ఎనిమిది ఏళ్లలో బీసీలకు రాయితీ రుణాలు ఇవ్వలేదు స్థానిక రిజర్వేషన్లలో 34శాతం నుంచి 22 శాతానికి కుదించడం బీసీ ప్రజాప్రతినిధులను పార్టీ నుంచి గెంటి వేయడం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్, నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ ఎం.రవీందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూలింటి వెంకటేశ్వర్లు, యువసేన అధ్యక్షులు నేష లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, సదుర్ల తిరుపతయ్య, నాయకులు నిరంజన్ యాదవ్, గంగోజీ కొత్త శ్రీనివాసులు, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు

## పిరమిడ్ ధ్యాన మందిరం ర్యాలీ



నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

పట్టణంలోని నాగర్‌కర్నూల్ రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీ సాయి పిరమిడ్ ధ్యాన మందిరం ఆదివారం ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన శాఖాహార శాంతి ర్యాలీలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు, అమల దంపతులు శ్రీ సాయి పిరమిడ్ ధ్యాన మందిరం నుంచి లింగాల చౌరస్తా వరకు ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. జంతు సామ్రాజ్యానికి స్వేచ్ఛగా బ్రతకనివ్వడమే నిజమైన మానవవతా ధర్మమని, భారతదేశం ప్రపంచంలో మొట్టమొదటి శాఖాహార దేశం అయ్యి తీరాలని అభిప్రాయపడ్డారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని సిలోని బావి తండాలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ, హనుమాన్ దేవాలయాల నిర్మాణానికి ఇజ్జ్ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్ రూ.1లక్ష విరాళం ఆలయ కమిటీ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సంజీవ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తండా ప్రజల కోరిక మేరకు ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసి ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, వార్డు సభ్యులు మంగ్య నాయక్, నాయకులు రవి, తుకారం, లచ్చిరాం, రాము నాయక్ ఉన్నారు.

## ఓటర్ నమోదు కార్యక్రమం పరిశీలన



తిమ్మాజీపేట : మండలంలోని గుమ్మకొండ గ్రామంలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం తహసిల్దార్ జేకే.మోహన్ పరిశీలించారు. ఈనెల 26, 27 రెండు రోజులపాటు మండలంలోని ఆయా గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వద్ద బూతు లెవల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు ఓటర్ నమోదు చేస్తున్న విషయం తెలిసిందే. గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటర్ నమోదు వివరాలను తహసిల్దార్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి. ఆన్‌లైన్‌లో ఎవరైనా దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం ఇచ్చారా, ఏ విధంగా ఓటర్ నమోదు చేస్తున్నారు తదితర అంశాలను ఆయన బీఎల్ఓను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యం యాదవ్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మురళి, మీసేవ ఆపరేటర్ భీమయ్య, పలువురు యువకులు పాల్గొన్నారు.

## రెడ్డి సేవాసమితి జిల్లా కార్యదర్శిగా రాందేవ్ రెడ్డి



తిమ్మాజిపేట : మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన చిలుక రాందేవ్ రెడ్డి రెడ్డిసేవా సమితి జిల్లా కార్యదర్శిగా ఎంపికైనట్లు రెడ్డి సేవాసమితి తిమ్మాజిపేట మండల శాఖ అధ్యక్షుడు ఆలేటి నర్సిరెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రెడ్డి సేవాసమితి సమావేశం నిర్వహించారు. రాందేవ్ రెడ్డిని రెడ్డి సేవాసమితి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకోవడం పట్ల సమితి మండల శాఖ తరపున మండల అధ్యక్షుడు ఆలేటి నర్సిరెడ్డి అభినందనలు తెలిపారు. రెడ్డి సేవాసమితి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని జిల్లా కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన రాందేవ్ రెడ్డి హామీ ఇచ్చారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేసిన రెడ్డి సేవాసమితి జిల్లా కమిటీకి, సభ్యులకు రాందేవ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పలు గ్రామాల రెడ్డి సేవా సమితి సోదరులు ఆయనను అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
గద్వాల
4
సోమవారం 28 ఆగస్టు 2023



## హామీలను అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు
ఏ వెంకటస్వామి, వీ.వీ నరసింహ




**నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల**
సీఐటీయూ ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు రెండు రోజుల ముగింపు సందర్భంగా నిర్మాణం , కర్తవ్యాలపై సీఐటీయూ జిల్లా , మండల ముఖ్య కార్యకర్తలతో సమావేశం సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడితే కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి అందరిని పర్మినెంట్ చేస్తామని, అసంఘటిత రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాల అమలు చేస్తామని , పారిశుద్ధ కార్మికులను గ్రామపంచాయతీ మున్సిపల్ పర్మినెంట్ చేసి అన్ని రకాలుగా ఆదుకుంటామని, భవన నిర్మాణ కార్మికులకు మోటార్ బైకు, స్కూటీ ఇస్తామని. స్కీం వర్కర్లకు మెరుగైన వేతనాలు ఇచ్చి తదితర సౌకర్యాలు కల్పిస్తామన్న హామీలు అమలుకు నోచుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐకేపీ వీవోఎలా వేతనాలు పెంచుతామని, షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల్లో జీవోలు అమలు చేస్తామని, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు రక్షణ చట్టం తీసుకొస్తామని తదితర హామీలు హామీలుగా మిగిలిపోయాయని అన్నారు. ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించేందుకు కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శులు వెంకటేశ్, నరసింహ , భాష , తిమ్మప్ప, తిరుమలేష్, గజేంద్ర, ఈశ్వర్ అన్న లక్ష్మన్న , గంగన్న , జిల్లా నాయకులు ఉప్పేరు నరసింహ ,కొత్తపల్లి నరసింహ, రాములు , ఘటన , అంజి తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ జెండావిష్కరణ



**క్రిష్టా :** మండలంలోని గుడుగూరు గ్రామంలో అంబేద్కర్ చౌరస్తాలో బీఎస్పీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం కావలి నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ విచ్చేసి మహనీయుల చిత్ర పటానికి పూలమాలతో నివాళులర్పించి బీఎస్పీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థుల త్యాగ ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా పథకాల పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఈ దోపిడీ రాజ్యాన్ని ఎదిరించాలంటే బహుజన రాజ్యం రావాలని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, అధికారం అందరికీ సమానంగా దొరికినప్పుడే పేదరికం పోతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా ప్రచారం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్జున్ రాజ్, ఎండీ అమీర్, చంద్రశేఖర్, పాలెం వెంకటయ్య, కే.వీ నరసింహ, మల్లికార్జున్, కృష్ణయ్య, తిమ్మయ్య, రాజు, తాయప్ప, శ్రీహరి, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఓటర్ నమోదు



**ఊట్కూర్ :** మండలంలో ఓటరు నమోదు ప్రక్రియ ఆదివారం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఓటర్ నమోదు కేంద్రాల వద్ద 18 ఏళ్లు నిండిన యువతీ,యువకులు ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారు. మరో పక్క మార్పులు ఉన్నట్లయితే ఫామ్ తీసుకొని నమోదు చేసి బీఎల్ఓలకు అప్పగించారు ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ అధికారులు, బీఎల్వోలు మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలని సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఓటరు నమోదు కేంద్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ తిరుపతయ్య పరిశీలించి పలు సూచనలు చేశారు.

## ప్రభుత్వ కాలేజీల్లో ..
## మధ్యాహ్న భోజనం ఏదీ..?

- విద్యార్థుల ఎదురుచూపు
- మధ్యాహ్న భోజనం అమలు చేయాలని వివిధ విద్యార్థి సంఘాల డిమాండ్

**నారాయణపేటటౌన్ :** ప్రభుత్వ కాలేజీల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తామన్న ఇంతవరకు అమలు చేయడంలేదని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి సంఘాల పోరాటంతో మాజీ డిప్యూటీ సీఎం, మాజీ విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అధ్యక్షతన ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, మోడల్ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించింది. అందుకు కార్యచరణ రూపొందించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. సర్కారు కాలేజీలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించేందుకు కార్యచరణ రూపొందించాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఇదివరకు అమలుకు నోచుకోవడంలేదు. విద్యార్థులకు మధ్యాహ్న సమయంలో భోజన వసతి లేనందున చాలామంది దూర ప్రాంతాల నుంచి విద్యను అభ్యసించడానికి రావడానికి విద్యార్థులు ఆసక్తి కనబరచడం లేదని నాయకులు ఆరోపిస్తున్నారు. జిల్లా వాసులు చాలా పేదరికంలో ఉన్నందున విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించడానికి వారికి ఆసక్తి ఉన్నప్పటికీ తల్లిదండ్రులకు పిల్లలను చదివించే స్తోమతలేక మధ్యాహ్న భోజన కారణంతో చాలామంది విద్యార్థులు తమ విద్యను మధ్యలోనే నిలిపివేయాల్సి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇకనైనా పునరాలోచన చేసి కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించాలని కోరుతున్నారు. ఒకపక్క ప్రభుత్వం ప్రభుత్వ కాలేజీల్లో అడ్మిషన్లు తీసుకోవాలని ప్రకటనలు ఇస్తూనే ఉన్నా.. అందుకు గ్రామాల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో కళాశాలలో అడ్మిషన్లు తీసుకున్నారు. మధ్యన భోజన వసతి లేకపోవడంతో వెనుకంజ వేస్తున్నారని పలువురు విద్యార్థులు పేర్కొంటున్నారు. కాలేజీల్లో అడ్మిషన్లు పెరిగినప్పటికీ మధ్యాహ్న భోజన కార్యక్రమం అమలుకాకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు విద్యార్థులు వాపోతున్నారు. కళాశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఈ విద్యా సంవత్సరంలోనైనా ప్రభుత్వం పునరాలోచన చేసి కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పిస్తే బాగుంటుందని కోరుతున్నారు. విద్యార్థులు ఉదయం ఇంటివద్ద అల్పాహారం చేసి, మధ్యాహ్న భోజనం చేయడానికి ఆర్థిక స్తోమత లేక ఇళ్లకు వెళ్తున్న పరిస్థితి. దీంతో విద్యార్థులు పూర్తిస్థాయిలో చదువలేక విద్యలో వెనుకంజలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఇకనైనా కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

**మధ్యాహ్న భోజనం ప్రారంభించాలి..**
కాలేజీల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించాలి.వివిధగ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకుపై చదువు చదివే అవకాశం కల్పించినట్టు అవుతుంది.



**- మోహన్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు**

## శాంతిభద్రతల పరిరక్షణకు కృషి : ఎస్పీ



**ఊట్కూర్ :** శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం మక్తల్ మండల కేంద్రంలో వచ్చే ఎలక్షన్స్, గణేష్ పండుగ సందర్భంగా రాపిడ్ యాక్షన్ ఫోర్స్, 100 మంది పోలీసులతో ప్రజలకు భద్రత భరోసా కల్పించడానికి రూట్ మార్చ్ నిర్వహిం చారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి పట్టణంలోని ఆజాద్‌నగర్ చౌరస్తా మీదుగా షరిఫా మసీద్, యాదవ్‌నగర్, జామా మజీద్, నల్లజానమ్మ టెంపుల్, నారాయణపేట ఎక్స్ రోడ్ చౌరస్తా, పడమటి ఆంజనేయ స్వామి దేవా లయం ముందు నుంచి పోలీస్ స్టేషన్ వరకు రూట్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్స్, వివిధ పండుగలు (గణేష్, మిలాద్ ఉన్ నబీ) ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా వీధులలో రూట్ మార్చ్ నిర్వహి ంచడం జరిగిందన్నారు.శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.అందులో భాగంగా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, ఆర్ ఏ ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాహుల్, సీఐలు రమ్ లాల్, రాబిన్ బాబు, సూరజ్, ఎస్ఐ పర్వతాలు, ఆర్ ఏ ఎఫ్ ఫోర్స్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదు తరగతులకు ..
# ఒకే ఉపాధ్యాయుడు

- వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత
- అయోమయంలో విద్యార్థులు
- వాలంటీర్లను నియమించాలని తల్లిదండ్రుల వేడుకోలు



**ఉండవల్లి :** కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను కొనసాగిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్పా ఆచరణలో అమలుకు నోచుకోని పరిస్థితి ఏర్పడింది. మండలంలోని వెంకటరమణ కాలనీలో ఐదు తరగతులు నిర్వహిస్తున్న ఒకే ఒక ఉపాధ్యాయుడు విద్యాబోధన చేస్తుండటం గమనార్హం. ఐదు తరగతులకు సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా ఒకే ఒక ఉపాధ్యాయుడు విద్యాబోధన చేస్తుండటంతో విద్య ప్రశ్నార్థకంగా మారింది. దాదాపు 26 మంది విద్యార్థులు ప్రస్తుతం విద్యా భ్యాసం చేస్తున్నారు. ఉపాధ్యాయులేకపోవడంతో విద్యార్థుల సంఖ్య రోజురోజుకు తగ్గిపోతుంది. గతంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 70 మంది విద్యార్థులు ఉండేవారని, ప్రస్తుతం పరిస్థితి దారుణంగా పడిపోయిందని స్థానికులు, ద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయురాలిని బదిలీ చేయడంతో సమస్య మరింత జఠిలమైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలోనే మన ఊరు - మనబడి కార్యక్రమం కింద పాఠశాలలో గదులు, మరుగుదొడ్లు తదితర వసతులు కల్పించినప్పటికీ ఉపాధ్యాయుల కొరత వేధిస్తుందని పలువురు విద్యావంతులు పేర్కొంటున్నారు. విద్యార్థులకు సరైన విద్యాభ్యాసం చేసేందుకు ఉపాధ్యాయులను నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గుణాత్మ విద్య కోసం ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చిన అభ్యసన పుస్తకాలు లేక శిక్షణ నిరుపయోగంగా మారి విద్యార్థులు ఉపయోగపడని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

**స్కావేంజర్‌లు లేక ఇబ్బందులు..**
మన ఊరు - మనబడి కార్యక్రమం కింద ప్రభుత్వ ఈఆర్ కాలనీలోనే ప్రాథమిక పాఠశాలను ఎంపిక చేసి పరిసరాల పరిశుభ్రత పై స్కావేంజర్స్ లేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. గతంలో స్కావెంజర్స్ ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ పాఠశాలలు పరిశుభ్రంగా ఉండేవని, మూత్రశాలలు, మరుగుదొడ్లు శుభ్రం చేయడానికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎండుముఖం పట్టిన పంటలు

- సకాలంలో కురియని వర్షాలు
- ఆందోళనలో అన్నదాతలు



**ఉండవల్లి :** ఖరీఫ్ కాలం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్న వర్షాలు అనువుగా పడకపోవడంతో వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి దాపురించింది. వర్షం కోసం రైతులు ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. ఆశించిన స్థాయిలో వర్షాలు కురియకపోవడంతో పంటలు సైతం ఆశించిన స్థాయిలో దిగుబడులు వస్తాయో లేదోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటల పెట్టుబడుల కోసం చేసిన అప్పులు తీరేది ఎలా అని ఆయో మ యంలో పడ్డారు. 2023 సంవత్సరంలో రైతులు ఎక్కువ శాతం మిరప మొక్కజొన్న ఉల్లి పత్తి వంటి పంటను సాగు చేశారు. వర్షాలు ఆశించిన స్థాయిలో కురియకపోవడంతో వేసిన పంటలు వాడిపోయే పరిస్థితి నెలకొంది. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన రైతు కష్టాలు గట్టేక్కే పరిస్థితులు కనబడడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వారంలో వర్షాలు కురవకపోతే పంటలు ఎండిపోతాయని రైతులు పేర్కొంటున్నారు. వర్షం కోసం పూజలు, ఊర్లోని దేవుళ్లను రైతులు భక్తిశ్రద్ధలతో పలు కార్యక్రమాలు చేస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

**సబ్సిడీపై ఎరువులు అందించాలి..**
వర్షాకాలం ముగిసే సమయం ఆసన్నమైనదని రబీ కాలానికి ప్రభుత్వం సబ్సిడీ విత్తనాలు ఎరువులు అందించాలని రైతులు కోరుతున్నారు. నడిగడ్డ ప్రాంతం సారవంతమైన నల్ల రేగడినేలలో పొగాకు, శనగలకు అణువుగా ఉంటుంది.

# కొనసాగుతున్న రిలే దీక్ష




**నారాయణపేటటౌన్ :** నారాయణపేట మండలం కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని చేపట్టిన నిరవధిక రిలే దీక్షలు ఆదివారం నాటితో 111వ రోజుకు చేరుకున్నాయి. ఆదివారం దీక్షను ప్రారంభించడానికి బీజేపీ రాష్ట్ర నాయకులు కెంచె శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక కోటకొండ ప్రాంతాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని, అందుకు ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి ప్రభుత్వాన్ని ఒప్పించి కోటకొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 110 రోజుల నుంచి కోటకొండ గ్రామంలో పార్టీలకు అతీతంగా కోటకొండ గ్రామ ప్రజలు చుట్టూ పక్కల గ్రామ ప్రజలు దీక్షలో పాల్గొంటున్న స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ ప్రాంత బీఆర్ఎస్ నాయకులు మండల ఏర్పాటుకు కృషి చేయాలి అని కోరారు. ఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడినంత మాత్రాన పాలాభిషేకం, టపాకాయలు కాల్చిన అంత మాత్రాన మండలం వచ్చినట్లు కాదన్నారు. ప్రాంత అభివృద్ధిపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉంటే మండల ఏర్పాటుపై ఉద్యమంలో కలసి రావాలని కోరారు. లేదా ఎమ్మెల్యే ను ఒప్పించి మండల ఏర్పాటుపై జీవో విడుదల చేయించాలని అన్నారు. లేనిచో వచ్చే ఎన్నికల్లో ప్రజలు గ్రామాల్లో తిరగనివ్వరని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎన్నికలలోపే మండలాల ఏర్పాటు జీవోను విడుదల చేయించాలని, లేనిచో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. దీక్ష శిబిరంలో కోటకొండ మండల కో కన్వీనం బీ. యాదగిరి, చెన్నప్ప,ఎడ్ల రాజు, ప్రవీణ్, కోలుకుంది కాశన్న, పోర్ల నర్సింహులు, కొంగరి రాములు, నారాయణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

- జిల్లా అధ్యక్షుడు తుమ్మలపల్లి రవి నాయుడు



**గట్టు :** కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు తుమ్మలపల్లి రవి నా యుడు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పెంచికలపాడు గ్రామానికి చెందిన యువకులు భారీ ఎత్తున జాతీయ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు తుమ్మలపల్లి రవి నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జాతీయ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ యువత భవిష్యత్ మారాలన్న, ఉద్యోగ అవకాశాలు రావాలన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. రాబోయే రోజులు నియోజకవర్గంలో మీ గ్రామం తరపున యువకులు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని యువతను కోరారు. కార్యక్ర మంలో గ్రామ యువకులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



## కాంగ్రెస్‌లో చేరిక..

- పార్టీలోకి ఆహ్వానించిన జెడ్పీ చైర్ పర్సన్

**గట్టు :** మండలంలోని ఇందువాసి గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు జెడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ సమ క్షంలో కాంగ్రెస్‌లో చేరారు. గద్వాల పట్టణంలోని జెడ్పీ చైర్‌పర్సన్ క్యాంప్ కార్యాలయంలో వీరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, గట్టుకృష్ణమూర్తి, సత్యనారాయణ, వెంకటస్వామి గౌడ్, అమర వాయి కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గౌస్, రమేష్, వసంత్, నరిసింహులు, గుండన్న,హన్మంతు,బల్గేర బజారీ, ఏసురాజు, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ డీఎస్సీ అభ్యర్థులకు శుభవార్త

**జోగులాంబ గద్వాల :** ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ స్టడీ సర్కిల్ ద్వారా ఉచితంగా డీఎస్సీ, టీఆర్టీ కోచింగ్ ఇస్తున్నట్లు ఎమ్మెల్యే కాంప్ కార్యాలయం నుంచి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో పేరు గాంచిన అధ్యాపకుల చే కోచింగ్ ఇవ్వబడునని,ఈ అవకాశాన్ని గద్వాల నియోజకవర్గ డీఎస్సీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం నుంచి అప్లికేషన్లు ప్రారంభమని, చివరి తేదీ వచ్చే నెల 3వ రకు ఉంటుందని తెలిపారు. తరగతులు ఎప్పుడు ప్రారంభమయ్యే విషయాన్ని వెల్లడిస్తామని తెలిపారు. ప్రతివారం గ్రాండ్ టెస్ట్ లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గద్వాల్‌లో ఉదయం 9:00 గంటలకు నుండి సాయంత్రం 5:00 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు.

## నేటి ధర్నాను జయప్రదం చేయండి



**నారాయణపేటటౌన్ :** భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. జిల్లా కేంద్రంలోని లేబర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుంచి అందించే బెనిఫిట్స్‌లను పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ద్విచక్ర వాహనాలను ఇస్తామని ఇప్పటివరకూ ప్రభుత్వము ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అరులైన భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. నేటి ధర్నాలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## ఓటరు నమోదును ..
## సద్వినియోగం చేసుకోవాలి

- వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**కోస్గి :** 18ఏళ్లు నిండిన యువతీ, యువకులు ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగానాయక్ అన్నారు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సర్జాఖాన్ పేట గ్రామంలోని 157,158,159 పోలింగ్ కేంద్రంలోని ఓటరు నమోదు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు కొత్త ఓటర్ల నమోదు తో పాటు, ఓటరు కార్డులో మార్పులు చేర్పుల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని అన్నారు. సెప్టెంబర్ 2,3 తేదీలలో కూడా ప్రత్యేక పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల నమోదు తో పాటు మార్పులు చేర్పులకు దరఖాస్తులను సంబంధిత బీఎల్ఓ లకు అందజేయాలని సూచించారు. కొత్తగా పెళ్లయిన వారు ఓటరు జాబితాలో మార్పులు చేర్పులకు వీలుంటుందని, రెండుసార్లు ఓటర్ నమోదు అయితే కుటుంబ సభ్యుల అభిప్రాయం మేరకు ఒక దానిని తొలగించాలని, చనిపోతే మరణ ధ్రువీకరణ పత్రం ఆధారంగా తొలగించాలని, సోమవారం నుంచి ఐదు రోజులపాటు ఇంటింటి సర్వే చేపట్టాలని ఆదేశించారు. కొత్త ఓటర్ల నమోదుకు ఫామ్ -6 ను, ఓటరు జాబితాలో మార్పులు చేర్పులకు ఫామ్ -8 ను పూర్తి చేసి అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఆర్ ఐ సుభాష్ రెడ్డి , జూనియర్ అసిస్టెంట్ బుగ్గే సాబ్, హనుమంతు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## గద్దర్ సంస్మరణ సభను జయప్రదం చేయండి



**జోగులాంబ గద్వాల :** జిల్లా కేంద్రంలోని బాలభవన్ లో నేడు జరిగే ప్రజా యుద్ధనౌక, ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ సంస్మరణ సభను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎస్. ఆశన్న కోరారు. ఆదివారం టీఎన్జీవో భవనంలో పాటల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దర్ తన ఆటపాటలతో పాలకుల విధానాలను ఎండగట్టి ప్రజలను చైతన్య పరచిన ప్రజా గాయకుడు గద్దర్ అని తెలిపారు. పల్లెపదాలతో పాటలు అందించిన ప్రజా కళాకారున్ని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేడు జరిగే గద్దర్ సంస్మరణ సభలో కళాకారులందరూ పాల్గొనాలని కోరారు. గద్దర్ కు సంబంధించిన పాటలను ప్రాక్టీస్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారుడు యూ. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు గట్టు నరసింహ, తిరుమలేష్, తిమ్మప్ప, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాల విడుదల

**ధరూర్ :** మండలకేంద్రంలోని వైఎస్సార్ చౌరస్తాలో గద్దర్ సంస్కరణ సభకు సంబంధించిన కరపత్రాలను నాయకులు ఆదివారం విడుదల చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బాల భవనం కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్న గద్దర్ సంస్కరణ సభకు పెద్ద ఎత్తున ప్రజలు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగ ,విద్యార్థి ,ప్రజా సంఘాలు , మహిళలు హాజరు కావాలని వాల్మీకి కోళ్ల హుస్సేన్, గోపాలరావు. నాగరాజు, రైతులు కార్మికులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి





**గట్టు :** దైవదర్శనం కోసం వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసు కుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. గట్టు మండలంలోని బింగి దొడ్డి తండా గ్రామానికి చెందిన కేతావత్ వీరేష్ నాయక్ భార్య లక్ష్మి పిల్లలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా కోస్గి మండలం ఉరుకుందు వీరన్న స్వామికి బింగ్‌దొడ్డి గ్రామం నుంచి వెళ్తుండగా.. రాయపురం గ్రామం వద్ద లారీ ఢీకొనడంతో బాలుడు గౌతం (6) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై నందికర్ హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు రోడ్డుపై గంటకు పైగా ధర్నా నిర్వహించారు. లారీని మానవపాటు దగ్గర పట్టుకున్నట్లు ఎస్ఐ తెలుపగా గ్రామస్తులు ధర్నాను విరమించారు. బాలుడు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. గాయాల పాలైన వీరేష్‌నాయక్ ,భార్యలక్ష్మిని మెరుగైన చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.